
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 20 । ఆగస్టు । 2023



సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 20.292 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 688 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు) -	రూ.60,210
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా) -	రూ.5,407
3 శాతం జీఎస్టీతో.. -	రూ.5,569
నవర (8 గ్రా) -	రూ.44,552

వాతావరణం

గరిష్టం/కనిష్టం
35.8 /29.0

శనివారం గాలిలో తేమ 48 శాతం ఉంది. ఆదివారం జిల్లావ్యాప్తంగా పలుచోట్ల చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.

డోంట్ వర్రీ.. ఇదిగో కర్రీ



- బిజీ లైఫ్‌లో వంటావార్పునకు అప్పుడప్పుడూ బ్రేక్
- కొత్త రుచులను పరిచయం చేస్తున్న కర్రీ పాయింట్లు
- నెల్లూరు నగరంలో 300లకు పైగా ఏర్పాటు

ప్రస్తుతం స్త్రీ, పురుషులు ఇరువురూ ఉద్యోగాలు, వ్యాపారాలు, చదువులు అంటూ రోజంతా బిజీ బిజీగా గడుపుతున్నారు. అధికశాతం మంది పూర్తి సమయాన్ని తమ వృత్తి, వ్యాపారాలకే కేటాయిస్తున్నారు. విద్యార్థులైతే హాస్టళ్లు, రూమ్‌లలో ఉంటూ చదువుకుంటుంటారు. వీరందరికీ కర్రీ పాయింట్లు నిత్యం నోరూరించే రుచికరమైన కూరలను అందిస్తూ ఆదరణ పొందుతున్నాయి. నిర్వాహకులు స్పెషల్ వంటకాలతో వినియోగదారులను ఆకర్షిస్తూ నగరవాసుల మన్ననలు పొందుతున్నారు.

సండే స్పెషల్

నెల్లూరు సిటీ: నెల్లూరు నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో కర్రీ పాయింట్స్ అనేకం వెలిశాయి. ఒక్క స్టోన్‌హౌస్‌పేట, నవాబుపేట ప్రాంతాల్లోనే 50 కర్రీస్ పాయింట్లు ఉన్నాయి. అలాగే బాలాజీనగర్, హరనాథపురం, చిల్డ్రన్స్‌పార్క్, చిన్నబజారు, పెద్ద బజారు, వీఆర్సీసెంటర్, మద్రాస్ బస్టాండ్, దర్గామిట్ట, వేదాయపాళెం, అయ్యప్పగుడి ఇలా ప్రధాన ప్రాంతాల్లో కర్రీస్ పాయింట్లు వెలిశాయి. ఇలా నగరంలో 300లకు పైగా కర్రీ పాయింట్లు ఉన్నాయి. నిర్వాహకులు కొత్త రుచులతో ఆహారప్రియులకు రోజుకో స్పెషల్ కర్రీని పరిచయం చేస్తున్నారు. 17 ఏళ్ల క్రితం మాగుంట లేఅవుట్ ప్రాంతంలో గంగోత్రి కర్రీస్ పాయింట్ ఏర్పాటైంది. అప్పట్లో నగరంలో కర్రీస్ పాయింట్‌లను పరిచయం చేసింది వారే. అయితే ప్రస్తుతం ఆ కర్రీస్ పాయింట్ లేదు.



ఘుమఘుమలాడే కూరలు రెడీ

గతంతో పోలిస్తే కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు కొంతమేర పెరిగిన నేపథ్యంలో బ్యాచిలర్స్ కర్రీ పాయింట్లను ఆశ్రయిస్తున్నారు. పప్పు, సాంబార్, తాళింపు, రసం, పచ్చడి నుంచి పెరుగు, మజ్జిగ వరకు కర్రీస్ పాయింట్లలోనే దొరుకుతున్నాయి. పప్పు, సాంబార్, రసంకు రూ.100 వెచ్చిస్తే నలుగురు వ్యక్తులకు ఆ కూరలు సరిపోతాయి. ఇవేకాక నిర్వాహకులు నాన్-వెజ్ కూరల్లో కొత్త రకాలను పరిచయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

కొందరికి జీవనోపాధి

హోటల్స్‌లో పనిచేసిన అనుభవం ఉన్నవారు, తమ కాళ్లపై తాము నిలబడాలనుకునేవారు కర్రీ పాయింట్లు ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారు.



ఉదయం 4 గంటల నుంచి కూరలకు సంబంధించిన కూరగాయలు, ఇతర వస్తువులు సమకూర్చుకుంటారు. ఉదయం 11 గంటలకే ఘుమఘుమలాడే అన్ని రకాల కూరలను తయారు చేసి వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నారు. మరలా సాయంత్రానికి కూడా వంటకాలు సిద్ధం చేసి నగర ప్రజలకు విక్రయిస్తూ తగిన ఆదాయం పొందుతున్నారు. వీరిలో రుచి, నాణ్యతతో కూడిన కూరలు, ఆహార పదార్థాలను అందించిన వారికి ఎక్కువ ఆదరణ లభిస్తోంది.

పచ్చళ్లు.. పొడులు

కర్రీ పాయింట్లలో అనేక రకాల పచ్చళ్లు అందుబాటులో ఉంటున్నాయి. కొన్ని కర్రీ పాయింట్లలో వారంలో ఏడు రోజులు ఒక్కో రోజు ఒక్కో మెనూ చొప్పున 7 రకాల పచ్చళ్లను అందుబాటులో ఉంచుతున్నారు. అలాగే కారపు పొడులు సైతం విక్రయిస్తున్నారు. నాన్-వెజ్‌లో ఫ్రై ఐటమ్స్, వెజిటబుల్స్‌లో కూడా కొత్త రకాల ఫ్రైలు అందిస్తున్నారు. గుత్తివంకాయ, కాకరకాయ ఫ్రై, అరటికాయ ఫ్రై.. ఇలా అనేక రకాల ఫ్రైలను కూడా విక్రయిస్తున్నారు.

సండే స్పెషల్ అదుర్స్

ఆదివారం వచ్చిందంటే నగరవాసులు సినిమాలు, షికార్లకు సమయం కేటాయిస్తుంటారు. నోరూరించే వంటకాలు రుచిచూసేందుకు ఇష్టపడతారు. దీంతో ఆదివారం హోటల్స్‌తోపాటు కర్రీ పాయింట్లు కూడా ప్రత్యేకంగా నాన్-వెజ్‌లో కొత్త రుచులను నిర్వాహకులు అందుబాటులోకి తెస్తుంటారు. రాగిసంగటితోపాటు బొమ్మిడాయల పులుసు, రొయ్యలు, చికెన్, మటన్‌లో ఫ్రైలు, కర్రీలు సిద్ధం చేస్తుంటారు. మామూలు రోజుల కన్నా ఆదివారం స్పెషల్ మెనూ సిద్ధం చేస్తుండడంతో తమ వ్యాపారం అధికంగా జరుగుతోందని కర్రీ పాయింట్ల నిర్వాహకులు చెబుతున్నారు.

రుచి, నాణ్యత ఇవ్వగలిగితేనే..

చాలాకాలంగా కర్రీ పాయింట్ నిర్వహిస్తున్నా. రుచి, నాణ్యత ఇవ్వగలిగితేనే కస్టమర్లు మళ్లీమళ్లీ వస్తారు. కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరల్లో హెచ్చుతగ్గులు చూసుకుంటూ కస్టమర్లకు అందుబాటు ధరల్లో కూరలు విక్రయిస్తుంటాం.

– మనోజ్‌కుమార్, కర్రీ పాయింట్ నిర్వాహకుడు

రుచికరమైన ఆహారం అందిస్తున్నారు



రెస్టారెంట్లు, హోటల్స్‌లో మాత్రమే ఆహారం బాగుంటుందని అనుకుంటాం. కానీ చిన్నచిన్న కర్రీ సెంటర్లలో కూడా ఇంటి రుచులను అందిస్తున్నారు. దీంతో ఇంట్లో వాళ్లు ఊర్లకు వెళ్లినా, బంధువులు హఠాత్తుగా వచ్చినా కర్రీ పాయింట్స్ ఆదుకుంటున్నాయి.

– గంగాధర్, వెంగళరావునగర్

ప్రశాంతంగా ఉప ఎన్నికలు

- సర్వేపల్లిలో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: జిల్లాలో శనివారం ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న సర్పంచ్, వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. జిల్లాలో ఒక సర్పంచ్ స్థానంతో పాటు 11 వార్డులకు ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఎన్నికలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగాయి. ఆపై ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు, పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టారు.

- (పూర్తి వివరాలు II పేజీలో)

మాదకద్రవ్యాల నిర్మూలనకు చర్యలు

- కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(క్రైమ్): మత్తు, మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్నిశాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎమ్.హరి నారాయణన్ అధికారులను ఆదేశించా రు. శనివారం మత్తు పదార్థాల నిర్వహణ కమిటీ(నార్కోటిక్ కోఆర్డినేషన్) సమన్వ య సమావేశం ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. భావితరాల భవిష్యత్‌పై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎస్పీ కె.తిరుమలేశ్వర రెడ్డి మాట్లాడుతూ గంజాయి రవాణా కట్టడికి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.

రైల్వే ట్రాక్‌పై నిలిచిన లారీ

- స్తంభించిన రైళ్ల రాకపోకలు



కొడవలూరు: కొడవలూరు రైల్వే గేట్ వద్ద ట్రాక్‌పై లారీ నిలిచిపోవడంతో రైళ్ల రాకపోకలు 45 నిమిషాలపాటు ఆగిపోయాయి. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకొంది. కొడవలూరు నుంచి నార్తురాజుపాళెం వైపు వెళుతున్న లారీ రైల్వే గేటు ట్రాక్ మీదకు చేరుకొన్న సమయానికి డీజిల్ అయిపోయి ఆగిపోయింది. వెంటనే రైల్వే అధికారులు అప్రమత్తమై ఎక్కడికక్కడ రైళ్లను నిలిపివేశారు. డ్రైవర్ హుటాహుటిన పెట్రోల్ బంకుకు వెళ్లి డీజిల్ తీసుకువచ్చి ట్యాంక్‌లో నింపి లారీని కదిలించాడు. అప్పటికే 45 నిమిషాల పాటు రైళ్ల రాకపోకలు, ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యం



జగనన్న కాలనీలో పూర్తయిన ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం: పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలంలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను మంత్రి శనివారం పరిశీలించారు. కాలనీలో లబ్ధిదారుడు కిషోర్ చైతన్య ఇంటి నిర్మాణం పూర్తి కాగా మంత్రి కాకాణి చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం ఇళ్ల నిర్మించుకుంటున్న ఎస్టీ లబ్ధిదారులకు ఎంపీడీఓ కార్యాలయంలో రూ.15 వేల చెక్కులను మంత్రి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో పేదల ఇళ్లు ఒక్కొక్కటిగా పూర్తి కావడం తనకు ఎంతో సంతృప్తినిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఎవరూ ఉండకూడదనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇల్లు నిర్మిస్తున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఇంటి స్థలం కానీ, ఇళ్లు కానీ మంజూరు చేయాలంటే ఏళ్ల తరబడి అధికారులు చుట్టూ తిరగాల్సి వచ్చేదని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగనన్న కాలనీల పేరుతో కొత్త ఊళ్లు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. వెంకటాచలంలో ఇళ్ల స్థలాల పంపిణీని అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు చేశారని మండిపడ్డారు. సర్వేపల్లిలో ఇళ్లు నిర్మించుకునే ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలతోపాటు అదనంగా రూ.15 వేలు ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ సత్యనారాయణరావు, ఎంపీడీఓ వెంకటరమేష్, తహసీల్దార్ కృష్ణ, హౌసింగ్ ఏఈ సీహెచ్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీలు కనుపూరు కోదండరామిరెడ్డి, పచ్చబట్ల మస్తానయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, ఎంపీటీసీ సభ్యుడు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, నాయకులు కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఈపూరు రజనీకాంత్‌రెడ్డి, ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి, మందల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడరన్ స్టోర్స్ అధినేత నరసింహారావు కన్నుమూత

నెల్లూరు(బృందావనం): నెల్లూరు వస్త్రవ్యాపార రంగంలో పేరెన్నికగన్న షోరూమ్ మోడరన్ స్టోర్స్ అధినేత దొంతంశెట్టి నరసింహారావు శనివారం మృతిచెందారని ది నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాతా వెంకటకిషోర్‌కుమార్ తెలిపారు. జిల్లా వస్త్ర వ్యాపార సంస్థకు పూర్వ అధ్యక్షుడిగా వ్యవహరించిన నరసింహారావు ప్రస్తుతం అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా ఉన్నారని తెలిపారు. ఆయన మృతి జిల్లా వస్త్రవ్యాపార రంగానికి తీరనిలోటని పేర్కొన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు.



దొంతంశెట్టి నరసింహారావు (ఫైల్)

మైనర్‌పై లైంగిక దాడి

వెంకటాచలం: ఇన్‌స్టాగామ్‌లో పరిచయమై మోసపూరిత మాటలతో నమ్మించి మైనర్‌పై లైంగికదాడి చేసిన నిందితుడిపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు మండలంలోని ఇడిమేపల్లి గ్రామానికి చెందిన చల్లా శేషుకు అదే మండలానికి చెందిన 16 ఏళ్ల బాలికతో ఇన్‌స్టాగామ్‌లో పరిచయం ఏర్పడింది. నిందితుడు తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి లైంగికదాడి చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా ఉప ఎన్నికలు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: జిల్లాలో ఖాళీలు ఉన్న 63 వార్డులు, రెండు సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే లోపే 50 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. అలాగే ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లిలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. మిగిలిన 11 వార్డులతోపాటు జలదంకి మండలంలోని లింగరాజు అగ్రహారం పంచాయతీలో ఎన్నికల నిర్వహణ చేపట్టారు.

వైఎస్సార్‌సీపీ ఖాతాలో చెర్లోయడవల్లి

ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో జరిగిన చెర్లోయడవల్లి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు చేరెడ్డి ప్రభావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి మండలం లింగరాజు అగ్రహారం పంచాయతీలో టీడీపీ మద్దతుదారు గెలుపొందారు.

ఎన్నికల ఫలితాలు ఇవే..

జిల్లాలో జరిగిన 11 వార్డుల ఎన్నికల్లో 6 వార్డులు వైఎస్సార్‌సీపీ ఖాతాలోకి వెళ్లగా.. 5 వార్డులు టీడీపీ ఖాతాలోకి వెళ్లాయి.

మండలం	గ్రామ పంచాయతీ	విజేత	ఏపార్టీ మద్దతుదారు
చేజర్ల	పాతపాడు	షేక్ మస్తాన్ (5వ వార్డు)	వైఎస్సార్‌సీపీ
జలదంకి	వేములపాడు	పొట్లూరి ఆదిలక్ష్మమ్మ (7వ వార్డు)	వైఎస్సార్‌సీపీ
కొండాపురం	సాయిపేట	సారంగుల రవీంద్ర (3వ వార్డు)	టీడీపీ
కోవూరు	పాటూరు	రామిశెట్టి రాజేశ్వరి (2వ వార్డు)	టీడీపీ
లింగసముద్రం	చిన్నపవని	పారా కోటేశ్వరమ్మ (2వ వార్డు)	టీడీపీ
ఉలవపాడు	ఆత్మకూరు	చిరుతోటి కోటేశ్వరమ్మ (5వ వార్డు)	టీడీపీ
మనుబోలు	మనుబోలు	పరిమళ ఆదిలక్ష్మి (4వ వార్డు)	వైఎస్సార్‌సీపీ
మనుబోలు	బండేపల్లి	ఆవుల రమణమ్మ (3వ వార్డు)	వైఎస్సార్‌సీపీ
మనుబోలు	మడమనూరు	ఉప్పు దేవసేనమ్మ (7వ వార్డు)	వైఎస్సార్‌సీపీ
రాపూరు	గిలకపాడు	చల్లా రాజగోపాల్‌రెడ్డి (3వ వార్డు)	వైఎస్సార్‌సీపీ
రాపూరు	బొజ్జనపల్లి	నిమ్మల రమణమ్మ (8వ వార్డు)	టీడీపీ
సర్పంచ్ ఎన్నిక			
జలదంకి	లింగరాజు అగ్రహారం	మంగల తిరుమల	టీడీపీ

సర్వేపల్లిలో చతికిలపడిన టీడీపీ మద్దతుదారులు



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న మనుబోలు వార్డు సభ్యురాలు పరిమళ ఆదిలక్ష్మి

- 9 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల ఏకగ్రీవం
- మరో మూడు వార్డుల ఎన్నికల్లో విజయకేతనం

పొదలకూరు: స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు చతికిలపడ్డారు. వైఎస్సార్‌సీపీ మద్దతుదారులకు ప్రజాక్షేత్రంలో ఏమాత్రం ఆదరణ తగ్గలేదని ఓటర్లు నిరూపించారు. ఇదే తరహాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా ఉండబోతాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం 12 పంచాయతీ వార్డులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇందులో పొదలకూరు మండలంలో మూడు, మనుబోలులో ఒకటి, ముత్తుకూరులో రెండు, వెంకటాచలంలో ఒకటి, టీపీగూడూరులో రెండు పంచాయతీ వార్డుల ఉప ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. పొదలకూరు మండలంలో బిరదవోలు, దుగ్గుంట, విరువూరు పంచాయతీ వార్డులకు ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవమయ్యాయి. ముత్తుకూరు పోలంరాజు గుంట, దువ్వూరువారిపాళెం పంచాయతీ వార్డులు ఏకగ్రీవం కాగా, వెంకటాచలం మండలంలో కురిచెర్లపాడు పంచాయతీ వార్డు ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. టీపీగూడూరు మండలంలో కోవెరపాళెం, పేడూరు పంచాయతీ వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. మనుబోలు మండలంలో చెర్లోపల్లి పంచాయతీ వార్డు ఏకగ్రీవం కాగా మడమనూరు, బండేపల్లి, మనుబోలు వార్డులకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. మూడు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు విజయకేతనం ఎగురవేశారు.

డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతులు

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలోని రెవెన్యూశాఖలో ఉండే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్లు 12 మందికి డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతులు కల్పిస్తూ కలెక్టరేట్ నుంచి శనివారం ప్రకటన విడుదలైంది. భూసేకరణ విభాగం స్పెషల్ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఎం.సురేఖ రాపూరు రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. మనుబోలు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.శివప్రసాద్ అదే కార్యాలయంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా, తిరుపతి కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్ కె.బాలాజీ బాలాయపల్లి రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా, తెలుగుగంగ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్ పి.బ్రహ్మయ్య జలదంకి రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అయిన ఎస్.వెంకటేష్ మర్రిపాడు రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ముత్తుకూరు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఎ.వేణుగోపాల్ కలిగిరి రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా, బుచ్చిరెడ్డిపాళెం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.మధుసూదనరావు కోవూరులో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా, తిరుపతి కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్ సీవీవీఎస్ శిరీష నాయుడుపేట రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా, తిరుపతి కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్ బీహెచ్ సుప్రభ ఆత్మకూరులో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా, కావలి తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పీఆర్‌పీ నరసారెడ్డి వరికుంటపాడు రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా, తెలుగుగంగ ఎస్‌డీసీ కార్యాలయంలో ఎస్ఆర్‌వి జి.మురళీకృష్ణ కలువాయి రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా, తెలుగుగంగ ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సి.సుప్రియ ఉదయగిరిలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా నియమితులైనట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ లైవ్	: రూ.134
లేయర్ లైవ్	: రూ.105
బ్రాయిలర్ చికెన్	: రూ.232
స్కిన్‌లెస్ చికెన్	: రూ.258
లేయర్ చికెన్	: రూ.178



నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి	: రూ.37
సన్నవి	: రూ.20
పండ్లు	: రూ.7

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

■ డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్, B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Com, MA, MLisc, BCA, BSc, BCom, BA, BLisc, Health & Sanitary Course @ 80080 10144. [NA-5215]

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular / lateral entry. 9381287629 [T-4521]

HOME TUTION

■ I to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటి వద్దే / మావద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమీ. 99635 18004. [NA-22419]

■ English Home Tution for X Class, Intermediate and Spoken English for Home Makers. Only evening between 5 and 9. Contact: 79811 57857. [NA-5217]

PARAMEDICAL

■ ప్రభుత్వ పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్లు DMLT, Ophthalmic, Radiography, Medical Imaging, Anesthesia, Cardiology, OT Technician, Dialysis, Optometry ECG, Cathlab, Health Assistant, విద్యార్హత : ఇంటర్ ఏనీ గ్రూప్ స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పరమేశ్వరి కాలేజ్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్, ఒంగోలు. ✆ 72075 55666, 96408 24225 [OA-85]

REAL ESTATE

■ గుంటూరు, విజయవాడ, Hyd, మంగళగిరి, కాజా, కాకాని, గోరంట్ల, లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ, Ok సిటీ, మెగా సిటీ, రాజధానిలో ఫ్లాట్స్ పొలాలు అ/కొ. ✆8639001165, 9849473838 [G-7303]

■ 15 లక్షల నుండి ఖాళీ స్థలములు, 50 లక్షల నుండి ఇళ్ళు, 25 లక్షలు నుండి అపార్ట్‌మెంట్‌లు కలవు. మీ స్థలములు ఇళ్ళు అమ్మదలచిన 15రోజులలో అమ్మి ఇవ్వగలము. కొనదలచిన సంప్ర: 94943 64444. [NA-22443]

TO-LET

■ స్టోన్‌హౌస్‌పేట మీసేవ ఎదురుగా 50 అం॥ల స్థలంలో 30 అం॥ల కట్టుబడి కలిగిన గోడౌన్ 30hp కరెంట్ సౌకర్యంతో అద్దెకు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి: 92967 01915. [NA-22386]

■ Single Room with attached BathRoom Fully Furnished Ac / TV Cot, Available for Rent 6,000/- per month. Near: Brundavanam, Nellore. Cont: 8074991375, 9959366677. [NA-1639]

■ Commercial Space Available at Stonehousepet for Offices, Colleges etc. 3 Floors. Each Floor 200 Sft. Further Details Contact: 92487 88898. [NA-22424]

■ నెల్లూరు మినీ బైపాస్ మాగుంట లేఔట్‌లో డాంలో వెనుక 3 బెడ్‌రూం ఫ్లాట్ 2000 Sft ఫర్నీచర్‌తో కలిపి లేదా ఫర్నీచర్ లేకుండా బాడుగకు ఇవ్వబడును. సెల్: 9494756450. [NA-1622]

■ నెల్లూరు, మిలటరి కాలనీ, కొండాయపాళెం గేట్ దగ్గర 2 బెడ్‌రూం (ఇండివిడ్యువల్ హౌజ్) గ్రౌండ్ ఫ్లోర్, నార్త్ ఫేస్ ఆఫీస్/ ఇల్లుకు అద్దెకు ఇవ్వబడును. సెల్: 9381607558. [NA-5828]

■ నెల్లూరు RTC వెనుక, శోదన్‌నగర్‌లో 2nd Floor, 2 BHK House ఆఫీస్ / రెసిడెన్సీకు & గ్రౌండ్ ఫ్లోర్‌లోని 2 రూమ్స్ గోడౌన్‌కు అద్దెకు కలదు. 9347338769. [T-1859]

■ గోడౌన్ రెంటికి : పెద్దపడుగుపాడు GNT రోడ్డు ఆనుకుని 7500 Sq.ft (50×150) కమర్షియల్ గోడౌన్ 1 ఎకరా ఖాళీస్థలం, పుష్కల నీటి సౌకర్యంతో బాడుగకు. 7013332153, 9701515664. [NA-10400]

■ ట్రంక్ రోడ్ R.S బ్రదర్స్ ఎదురుగా, అపార్ట్‌మెంట్ డబుల్ బెడ్ రూమ్ మరియు జయభారతి హాస్పిటల్ వెనుక RK టవర్స్ అపార్ట్‌మెంట్ 3 బెడ్‌రూమ్ బాడుగకు. సంప్ర॥ 9704779973. [C-777194]

FOR SALE

■ నెల్లూరు ఆవారి వీధిలో డోర్ నెం. 18/6/34 షాపు, పడుగుపాడు రైల్వేస్టేషన్ ఎదురుగా అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ అమ్మకమునకు కలవు. సెల్: 8977789111, 8885197250. [N-785358]

FLAT FOR SALE

■ మైపాడు గ్రామం మేన్‌రోడ్‌లో 50,000/- బాడుగ వచ్చు అపార్ట్‌మెంట్ మరియు 300 అం॥ చుట్టు ప్రహరీ ఉన్న ఖాళీస్థలం అమ్మబడును. శివ: 9177971657. [NA-22440]

■ నెల్లూరు సిటీ, కలెక్టర్ బంగ్లా దగ్గర బషీర్‌నగర్‌లోని లేక్వ్యూ అపార్ట్‌మెంట్‌లోని తూర్పు ఫేస్‌లో 2 ఫ్లాట్స్ ఒక్కొక్క ఫ్లాట్ 928 చ.అ., పడమర ఫేస్ 1 ఫ్లాట్ 1012 చ.అ., 3 ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సెల్: 9849268076, 6302519512. [NA-54]

■ నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789, 9866008989. [NA-22422]

■ Newly Constructed 2BHK Flats Sale ISKON City Nellore Loan Facility, Ready to Move Owners. Ph : 8142961601. [WB-22270]

ప్రకటన గోరంత స్పందన కొండంత

COMMERCIAL SPACE FOR SALE

■ కమర్షియల్ స్పేస్ ఫర్ సేల్: కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. నెల్లూరు ట్రంక్ రోడ్(కాపు వీధి) మెయిన్‌రోడ్ నందు ఉన్న 3 అంతస్తుల షోరూం బిల్డింగ్ అమ్మబడును. ధర: 2కోట్ల 20లక్షలు ఫైనల్ సంప్ర॥ 9948649818 [G-7543]

PLOT FOR SALE

■ శ్రావణమాసం స్పెషల్ ఆఫర్: ప్లాటు కొన్నవారికి 10 గ్రా॥ బంగారం ఇవ్వబడును. నెల్లూరుకు 5 కి.మీ. దూరంలో ధనలక్ష్మీపురంలో ప్లాటు అంకణం రూ॥ 1,25,000/- నరుకూరు సెంటర్ దగ్గరలో NUDA Approved ప్లాటు అంకణం రూ॥ 80వేలకే అమ్మబడును. సెల్: 6281411178, 9121452347. [NA-11296]

■ నెల్లూరు, ఉస్మాన్ సాహెబ్‌పేట NDR లేఔట్‌లో వినాయకుడి గుడి ప్రక్కన తూర్పు ఫేసింగ్ ఓపెన్ ప్లాటు సైజు 20x30.5 అంకణం ధర: 5,30,000/- సంప్ర: 8179487211. [NA-1624]

■ నెల్లూరు అల్లీపురం రోడ్ (నవాబుపేట శివాలయం) పెట్రోల్‌బంకు ఎదుట రైట్ DTP లేఅవుట్‌లో 16 $^3/_4$ అం॥ (తూర్పు ఫేస్) ఇల్లు కట్టేందుకు అనువైన ప్లాటు అమ్మకం. సంప్ర: 9908955048, 9347115438. [NA-2535]

■ నెల్లూరు చిల్డ్రన్స్ పార్కు దగ్గర పుట్టా వీధిలో పడమర ఫేస్ గల 9 అం॥ల స్థలం అమ్మబడును. 1 అం॥ రేటు : 4,90,000/-. వివరాలకు సంప్రదించండి: 81259 58159. [NA-22418]

■ నేషనల్ హైవేలో మాగుంట ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలో (పాత బాలాజీ స్టీల్స్) 100 అం॥ల స్థలం మొత్తంగా లేదా 50 అం॥లుగా కూడా అమ్మబడును. సంప్ర: 9177751401, 9866243200. [NA-223]

■ నెల్లూరు, ఉస్మాన్‌సాహెబ్‌పేట, కోదండరామపురం మహాలక్ష్మీ గుడి వీధిలో 20 అం॥లు, ధనలక్ష్మీపురం రాజరాజేశ్వరి నగర్ లేఅవుట్ నందు 20 అం॥ల ప్లాటు అమ్మబడును. 91774 79509. [NA-7077]

■ సత్యంజీ, ఆదిత్య, అపోలో, Pride Park, MK, ప్రశాంతి, త్రివేణి, త్రివేణి, బాలాజీ, మహావీర్, ధర్మవీర్, జయనగర్, వరిగొండ, గోల్డెన్ సిటీ గల లేఅవుట్‌లలో ప్లాట్లు కొనబడును. 90004 34754. [NA-7078]

■ కాకువల్లిసింధుతపోవన్‌లో ఫ్లాట్ నెం.3, ధనలక్ష్మీపురం AVరెడ్డి లేఔట్‌లో300అం॥లు,గొలగమూడి రోడ్డులో సత్యంజీ లేఅవుట్‌లో ప్లాట్ నెం.50, వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కాలేజి ఎదురు లేఅవుట్‌లో 4 ప్లాట్లు అమ్మకం. 98664 10052. [N-1189591]

■ ప్లాటు అమ్మకమునకు కలదు. వెంకటాచలం టోల్ గేట్ దగ్గర, S.No.729/3 ప్లాటు నెం.20, వడ్డిపాళెం, వీరన్నకనుపూరు బిట్-1, విష్ణుప్రియ గార్డెన్స్, SPSR నెల్లూరు జిల్లా. 7989719900 [G-7545]

■ కల్లూరుపల్లి వెంగమాంబ లేఅవుట్ 62.5 అంకణములు తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మబడును. అంకణము - 60,000/-. సంప్ర: 9441845596. [C-777191]

■ నెల్లూరు, బాలాజీ నగర్, రామ మందిరం వీధి నందు 40 అంకణములు ఖాళీ స్థలం అమ్మబడును. సంప్రదించండి : 86392 67479, 80748 63026. [T-4529]

SALE / RENT

■ నెల్లూరు, నగర నడిబొడ్డున, VRC దగ్గర 16000 చ॥అ॥, G+3 ఫ్లోర్ల కమర్షియల్ బిల్డింగ్, విశాలమైన కార్ పార్కింగ్‌తో సేల్ / రెంట్‌కి ఇవ్వబడును. సంప్ర: 98499 98265. [NA-10503]

RENT / SALE

■ మాగుంట లేఅవుట్, ఇస్కాన్ సిటీ, పొదలకూర్ రోడ్డు, ద్వారకా, జర్నలిస్టు కాలని, ప్లాట్లు, బిల్డింగ్స్ కలవు. Rent / Sale. Cont: 9885973476, 9908485939. [N-755307]

HOUSE FOR SALE

■ నెల్లూరు B.V.నగర్, NGO కాలనీ 2వ వీధి, విశ్వసాయి కాలేజ్ దగ్గర 33 $^1/_2$ అం॥ (నార్త్ ఫేస్) డబుల్ బెడ్‌రూం ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. 9052177700, 9849269185. [NA-5827]

■ నవాబుపేట, నజీర్‌తోట షాది మంజిల్ ఎదురుగా 20 $^1/_2$ అం॥ స్థలములో 3 రేకుల ఇల్లు అమ్మబడును. ఫైనల్ రేట్: 1,60,000/- శివ: 9177971657. [NA-22441]

■ నెల్లూరు, వెంకటాచలం క్యూబా ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా, NH-5 దగ్గర సింగిల్ బెడ్‌రూం గ్రౌండ్ ఫ్లోర్/ 1st ఫ్లోర్ గల ఇల్లు అమ్మకానికి కలదు. సెల్: 9551111883, 8688802229. [N-1205880]

■ నెల్లూరు నుండి 8km దూరంలో మైపాడు రోడ్డుకు ఇండిపెండెంట్ 1BHK 29,90,000 రేటుకు, ఇండిపెండెంట్ 2BHK 34,90,000కు అమ్మబడును. సెల్: 63004 37419. [NA-22433]

■ హరనాథపురంలోని సిల్వర్‌ఓక్స్ స్కూల్ దగ్గర గృహప్రవేశంనకు సిద్ధంగా ఉన్న 2BHK న్యూ హౌస్ with కారు పార్కింగ్ సౌకర్యంతో అమ్మబడును. 99890 60890, 76608 34505. [NA-7076]

LAND FOR SALE

■ 120 Acres Converted Land for Sale @ Rachapalam Village, Near Naidupet, Nellore District. 2km from NH-16 Chenni High way for Industrial or other Multi Purpose Use. Ph : 98481 10543, 88855 66086. [V-2083]

■ నెల్లూరు జిల్లా అల్లూరుకి 18.కి.మీ. దూరంలో గోగనపల్లి రోడ్డు దగ్గర రోడ్ ఫేసింగ్ 10 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. ఎకరా రూ॥ 25 లక్షలు. సంప్ర: 9704235935. [N-1231880]

■ ధనలక్ష్మీపురం కాకుపల్లి సెంటర్ నుండి 2 km దూరంలో 25 సెంట్లు భూమి అమ్మబడును. ఫామ్‌హౌస్‌కి అనుకూలం. వివరాలకు సంప్రదించండి: 70362 31356. [NA-22434]

REAL ESTATE

■ కావలి హైవే ఫేసింగ్‌లో అంకణం రూ.45,000/- మాత్రమే. అన్ని వసతులతో ఇప్పటికి ఇప్పుడు ఇల్లు కట్టుకొనుటకు అనువైన వెంచర్స్. ఫోన్: 8639975344, 8074807328. [N-781568]

SERVICES

■ కోవూరు షిరిడి సాయి లేఅవుట్ నందు చెట్లు క్లీనింగ్, రోడ్లు, కరెంటు, వాటర్ పైపులైన్ డెవలప్‌మెంట్ కొరకు ప్లాట్లు గలవారు సంప్రదించండి: సెల్: 9700624199. [N-1231126]

■ బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5216]

■ మీ బంగారం బ్యాంకులో గాని ఏ ఇతర సంస్థలలో గాని తాకట్టులో వున్న మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును 100% స్పాట్ క్యాష్ ✆ 8897552200 [T-142]

అద్భుత అవకాశం
నెల్లూరు మనుబోలు దగ్గర, పద్మావతి హోటల్ ప్రక్కన నేషనల్ హైవేకి ఆనుకొని ఉన్న
శ్రీ సత్యంజీ హైవే హోమ్ సిటీ లో
హైవే ఫేసింగ్ కమర్షియల్ ఓపెన్ ప్లాట్స్ అమ్మకం లేదా డెవలప్‌మెంట్ పద్ధతిలో ఇవ్వబడును
మావద్ద ప్లాటు కొన్నవారికి
24% వడ్డీ గ్యారంటీ ఇవ్వబడును
18 సం. పైబడిన వారు డిజిటల్ మార్కెటింగ్ చేయగలవారు శ్రీ సత్యంజీ ఆఫీసును సంప్రదించగలరు
మీరు ఒక కస్టమర్‌ను పరిచయం చేస్తే మీకు స్పెషల్ గిఫ్ట్ మరియు ఆ కస్టమర్‌కి మా కంపెనీ సర్వీసు ఇస్తుంది
మా వెంచర్లు: గొలగమూడి, నరుకూరు రోడ్డు
Sri SatyamG Land Developers & Builders
7331111897, 9100155666

BUSINESS OFFER

■ Prabhakar Reddy మ్యాట్రిమోని & రియల్ ఎస్టేట్ Hyd. హెడ్ ఆఫీస్‌గా నిర్వహించు వారికి Franchise కొరకు నెల్లూరు,ఒంగోలు, విశాఖపట్నం వ్యక్తులు సంప్రదించగలరు. ఫోన్: 9391198332. [H-189245]

■ స్త్రీ/పురుషులు, చిన్న పెట్టుబడితో ప్రతినెల 25000/- ఫిక్స్‌డ్ వేతనంతో పాటు మీకు సరిపడ ఆదాయం పొందండి. ఫోన్ : 7386425653, 7416087357 [H-189383]

■ శ్రీ మల్లరి మసలాస్, పొడులు & స్నాక్స్ కొరకు ఏరియా వారీగా లైన్ సేల్స్‌మెన్ లేదా మండలాల వారీగా సొంత మార్కెటింగ్ అనుభవం గల డీలర్స్ కావలెను. సంప్ర॥ ✆ 86868 99991 [O-191477]

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం, MD,DM (NIMS) రుమటాలజిస్ట్ - కీళ్ళవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజి సెంటర్, Opp. SBH Bank, జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-1835]

OLDAGE HOME

■ శ్రీ సాయి వృద్ధాశ్రమం, వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు, పక్షవాతం, మానసిక వికలాంగులకు ఎటువంటి వారికైనా దాక్టర్లచే పూర్తి సేవలు చేయబడును. 77803 60479, 86862 04499. [N-1205861]

FRANCHISE
Just Baked
నెల్లూరు జిల్లా-2 నందు ఫ్రాంచైజ్ ఇవ్వబడును
ఇవ్వబడును
9866721235

WANTED

■ MDH రెనాల్ట్ షోరూంల నందు అనుభవం కల్గిన సర్వీస్ మేనేజర్ కడప షోరూమ్ కొరకు మరియు కడప, నెల్లూరు, తిరుపతి షోరూంల కొరకు మంచి అనుభవం కల్గిన సేల్స్ హెడ్స్-3 కావలెను. వివరాల కొరకు సంప్ర : 83746 44707, 79955 45226. [N-1231191]

■ మా హాస్పిటల్ నందు పని చేయుటకు ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు కావలెను. వ: 25సం॥లోపు ఉండవలెను. అర్హత: 10th OR Inter. జీతం: 9,000/- సంప్ర: 9505990009 [N-755306]

■ నెల్లూరు, బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో నైట్ డ్యూటీకి యువకులు కావలెను. వివరాలకు సంప్ర : 95501 89885. [NA-5824]

■ PRIME TVS SHOW ROOM నందు సర్వీస్ అడ్వయిజర్స్, టెక్నీషియన్స్, టెలీకాలర్స్, అసిస్టెంట్ టెక్నీషియన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. 77997 89107, 91212 84992. [N-1189165]

■ సెక్యూరిటీ గార్డులు / లేడి గార్డులు మహాలక్ష్మీపురంలోకి చదువు 10వ తరగతి చదివిన వారు కావలెను. భోజనం వసతి, రూము కలదు. సెల్: 99510 72170, 96186 18652. [N-1189163]

■ రేబాలలో ఇంటర్ స్టూడెంట్‌కి Accounts, Civics, Economics హోమ్ ట్యూషన్ చెప్పేందుకు టీచర్ కావలెను. సాలరీ: నెలకు 8000/- సంప్ర: 8125433135. [N-785359]

■ Wanted Executives in Nellore. Bluechip Corporate Investment Center Pvt.Ltd. Qlf: Any Degree. Sal: 14,000 + Incentives. Ph: 6302030028, 0861-2340260. [NA-5830]

■ Wanted OBSTETRICIANS for Lotus Hospital with Experience in Normal / Assisted Deliveries & Cesarean Section. Cont: 9121282909. [N-1189164]

■ Wanted Team Leaders / Marketing Executives & Female TeleCallers cum Office Assistant. Qly: Degree. Salary: 15K + Commissions + PF + ESI. Cont: 9885844445. [NA-11300]

■ Wanted Primary Incharge Experienced & Qualified. Salary Negotiable. Contact: NLF School, Kovur. Cell: 9177406789. [N-1231128]

■ Wanted Office Staff. Qlf: Any Degree. Telugu & English Read & Writing also Computer Knowledge. Sal: 10,000/- Cont: 9492465627. [NA-5222]

■ Wanted Experience Teachers to teach Maths 1st to 5th Classes. Salary: 12,000/- Contact: 6305154417. [NA-5829]

■ Wanted Teachers to teach 1st - VI th Class All Subjects. Sal: Rs.10,000-15,000/- VII th - X th Class Biology. Sal: Rs.4,000/- per Hour & Also P.E.T, Sal: Rs.15,000/- Contact Immediately. Ph: 9440266743. [NA-2536]

■ We are looking for best Employees (Asst. Engineers, Site Supervisors & Accountants) to work in Leela Interiors. Attractive Salaries. If anyone interested just call: 9949614977. [NA-22438]

■ Real Estate & Digital E-Commerce ప్రమోట్ చేయుటకు Marketing Executives కావలెను. స్త్రీ/పు॥ Degree & MBA, చదువుచున్న/ పూర్తి అయిన విద్యార్థులు కావలెను. 9346303937, 7989552010. [N-1231190]

■ నెల్లూరులో ఇంట్లోనే ఉండి వంట చేయుటకు వంట మనిషి వెంటనే కావలెను. సంప్రదించండి: సెల్: 7708054002. [NA-22442]

■ Ween Pharma నందు డెలివరీ మరియు కలెక్షన్‌కి నెల్లూరు జిల్లాలో Boys కావలెను. Age: below 30yrs, అర్హత: below ఇంటర్. ఫోన్: 8328290072. [NA-22444]

■ ఫెయిత్ దా॥ ప్రవళిక, BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. రాజరాజేశ్వరి గుడి వెనుక, పోస్టల్ కాలనీ, 8వ వీధి, నెల్లూరు. ఫోన్: 9246465433. [NA-22439]

■ సూళ్ళూరుపేట, చెన్నైలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ASO, SO, ఫీల్డ్ మేనేజర్ కావలెను. రూం+ ఉచిత భోజనం వసతి కలదు. 9841062646, 9841053583. [NA-22446]

■ స్నేహ కౌన్సిలింగ్ సెంటర్‌లో లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. జీతం: 11వేలు. టైం: 9-45am to 8 pm. Age: 35 సం.లోపు. నెల్లూరు నగరం వారు మాత్రమే. సంప్ర: 9346708090. [NA-22445]

■ కావలిలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పని చేయుటకు అసిస్టెంట్ మేనేజర్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: 7075034267. [N-1231883]

■ ఆన్‌లైన్ & జిరాక్స్ సెంటర్ యందు పని చేయుటకు పు/స్త్రీ॥ కావలెను. Qual: కంప్యూటర్ నాలెడ్జ్. Sal: 10,000 to 13,000/- VRC Center, Nellore. Cell: 7799514388. [N-1231127]

■ నెల్లూరు బాలాజీనగర్ & కావలి నందు బ్రాంచ్‌ల నందు పని చేయుటకు ప్రైమరీ & హైస్కూల్‌కు ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ టీచర్లు కావలెను. సంప్ర: 8790027909, 9063965224. [N-1231882]

■ ప్రముఖ వ్యాపార సంస్థ, కావలి, ఒంగోలు నందు వర్క్ చేయుటకు అనుభవం గల యువకులు కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్, భోజన వసతి కలదు. సెల్: 8639975344, 8074807328. [N-781567]

■ నెల్లూరు, ముత్తుకూరు, సర్వేపల్లి పరిసర ప్రాంతాలలో పని చేయుటకు అనుభవం ఉన్న సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. 12 గం॥ల డ్యూటీ. PF+ESI కలదు. 82976 75977. [NA-22435]

■ హిమక్రీమ్ ఐస్‌క్రీమ్ షాపు నందు పని చేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 9000/- ఆటో చార్జీలు + భోజనం ఫ్రీ. వివరాలకు సంప్రదించండి. సెల్: 78010 34111. [NA-22427]

■ ఇంటిపని, వంట పని చేస్తూ, ఒక పాపని చూసుకోవడానికి ఏ బాదరబందీ లేని ఆడ మనిషి కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 99852 64803. [NA-5823]

■ Walk in Interview: Sai Marine exports pvt ltd. నెల్లూరు, నారాయణరెడ్డి పేట వద్ద పని చేయుటకు అడ్మిన్, HR, ప్రొడక్షన్ సూపర్‌వైజర్స్ కావలెను. only ఫ్రెషర్స్ బయోడేటాతో నేరుగా సంప్ర. [NA-22431]

■ నెల్లూరు, విడవలూరు(మం) ముదివర్తి టింబర్ ఉడ్ కంపెనీలో పని చేయుటకు HR, అడ్మిన్, ప్రొడక్షన్ సూపర్‌వైజర్స్ M/F ఫ్రెషర్స్ కావలెను. Mail ID: srinivasatimberwood@gmail.com [NA-22432]

■ సిగ్మా యాడ్స్ & ఆన్‌లైన్ సర్వీస్ నందు పని చేయుటకు కంప్యూటర్ అనుభవం ఉన్న యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 91607 11786. [NA-5822]

■ Wanted Female Teachers to Teach English for I-VII Classes. Contact: SRK English Medium Scool. Further Details Contact: 77990 12456. [N-785278]

■ ప్రముఖ కేబుల్ సంస్థ నెల్లూరు, విజయవాడ వైజాగ్ నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. Qul: 9th, 10th, ITI, ఇంటర్, జీ:10k-15k. ✆ 9494829197, 6300950372 [G-786492]

■ త్రివేణి హోటల్ హైదరాబాద్ నందు వృద్ధులకు, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888. [HA-529]

■ Now Hiring Sales Staff, SRI Mahalaxmi Jewellers & Pearls, Jubilee Hills, Hyderabad. Join our Prestigious group for growth. Male Candidates only. Excellent pay. Ph: 9000703311, 9100112221, 9441436385. [HA-11739]

■ హస్పిటల్స్‌కు కావా. VIP ఇంట్లో పెద్దవాళ్లను చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంటమనుషులు RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్ + భోజనం, Hyd. ఫోన్: 7995365999 [HA-530]

■ Tele Callers, Office Staff, Marketing Executives కావలెను. జీతం: 8,000 నుండి 12,000/- వివరాలకు సంప్రదించండి. సెల్: 91105 53735, 89198 98179. [NA-5818]

■ Wanted Science Teacher to Teach upto 7th Class. Further Details Contact: 99897 60006. [NA-219]

■ వర్క్ ఫ్రం హోమ్: గ్లోబల్ కంపెనీ గృహిణులు, రిటైర్డ్ నిరుద్యోగులు, స్టూడెంట్స్, చిరుద్యోగులు, టీమ్ లీడర్స్ కావలెను. P/T, F/T, Age: 20+ ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 6281034810 [G-751566]

■ స్మార్ట్ ఫోను, జూమ్ యాప్, వర్క్ ఫ్రమ్ హోమ్ AP న్యూ బ్రాంచ్ ఆఫీసు M/F 10th-PG, P/T, F/T, 15K-30K Cont: ✆ 6301174077. [G-751561]

■ నెల్లూరు ఉస్మాన్ సాహెబ్ పేట (ఆంజనేయస్వామి) వీధిలోని ఆడిటర్ ఆఫీసులో పని చేయుటకు Tally లో అనుభవం గల అకౌంటెంట్స్ కావలెను. CH.వెంకటేశ్వర్లు. సెల్: 98481 58694. [NA-198]

■ ప్రముఖ విద్యా సంస్థకు అనుభవం వాక్‌చాతుర్యం కల్గిన లేడీ కౌన్సిలర్ & లేడీ టెలికాలర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9030030126. [T-1225424]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221522]

■ నెల్లూరు వేదాయపాళెం నందు గల శ్రీ దుర్గ మ్యాట్రిమోనీలో పనిచేయుటకు,కంప్యూటర్ నాలెడ్జ్ కల్గి మహిళలు కావలెను. Q: Any డిగ్రీ or PG, S: 12K-15K వరకు, 8008666796, 9390393578. [T-4534]

■ సూళ్లూరుపేటలో శ్రీ ప్రైవేట్ లిమిటెడ్ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది మరియు టెలికాలర్లు కావలెను. అధిక జీతం ఇవ్వబడును. తెలుగు, తమిళం, ఇంగ్లీష్, హిందీ వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యం కలదు. సంప్ర: 8885805677, 8885278009. [T-1900]

■ Wanted Office Admin (M/F) For Samsung Service Center Back Office Job : 9.30 to 6.30 at Nellore Call : 9347173021 [WB-21983]

■ రెయిన్‌బో కంపెనీలో బ్యాక్ మార్కెటింగ్ చేయుటకు కావలెను. 10th, Inter, పాస్/ఫెయిల్. కమీషన్ ఇవ్వబడును, 2 వీలర్ కంపల్సరీ, ఫోన్ : 9398981980 [H-189472]

■ Wanted Female Teachers for LKG, Sri Krishna Chaitanya E/M School, Brahman Street, Santhapet, Nellore. Ph : 9440549459. [HA-53]

■ TO TEACH (VI-X) CLASSES MATHS, Chemistry, Biology (IIT/NEET Foundation Faculty) & Principal & English. Location: Nagarkurnool 100 KM From Hyderabad & Kurnool. Contact: 8919670824, 9490696317. [J-1172394]





దేశాలు వేరైనా డ్యాన్స్ నీదేనయా!

వైరల్

● టాంజానియాలో కంటెంట్ క్రియేటర్ కిలీపాల్ తన సోదరి నీమ్‌పాల్‌తో కలిసి చేసిన డాన్స్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. రణ్‌వీర్ సింగ్, ఆలియా భట్ 'రాఖీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ' సినిమాలోని 'ఝుమ్కా' పాటకు కిలీపాల్, నీమ్‌పాల్‌లు స్టెప్పులు వేశారు. తమ సంప్రదాయ దుస్తులు ధరించి చేసిన ఈ డ్యాన్స్ వీడియో 1.4 మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

● ఏ దేశమేగినా గానం నుంచి నృత్యం వరకు ఏదో ఒక రూపంలో దేశం మనతో ఉంటుంది. తాజాగా ఐకానిక్ వాషింగ్టన్ మాన్యుమెంట్ (యూఎస్) బ్యాక్‌గ్రౌండ్‌గా స్వాతి జయశంకర్ భరతనాట్యం చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో లక్షలాది వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 'బ్యూటిఫుల్ బ్యాక్‌గ్రౌండ్ బ్యూటిఫుల్ డ్యాన్స్' అంటూ కామెంట్ సెక్షన్ ప్రశంసలతో నిండిపోయింది.

మణికేరళం



ఎక్కడి కేరళ? ఎక్కడి మణిపుర్? అయితే మానవత్వానికి భౌగోళిక సరిహద్దులతో పని లేదు అని నిరూపించే విషయం ఇది. కేరళ కొచిలోని ఆర్‌సీపీ రెస్టారెంట్‌లో మణిపుర్‌కు చెందిన సుస్మిత పనిచేస్తుంది. సర్వీస్ స్టాఫ్‌లో ఒకరైన సుస్మిత ఎప్పుడూ చురుగ్గా ఉంటుంది. మూడుసార్లు 'బెస్ట్ ఎంప్లాయి'గా అవార్డ్ కూడా అందుకుంది. అలాంటిది... ఓ రోజున సుస్మిత డల్‌గా ఉండడం చూసి 'ఏమైంది?' అని అడిగాడు జనరల్ మేనేజర్.

తన రాష్ట్రం మణిపుర్‌లో జరుగుతున్న అల్లర్లు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తల్లి, సోదరి గురించి ప్రస్తావిస్తూ 'వారికేమైనా అవుతుందేమో' అంటూ భయపడింది.

విషయం తెలిసిన చెఫ్ పిళ్లై, అతని టీమ్ మణిపుర్ నుంచి ఆమె తల్లి, సోదరిలను రప్పించి కోచిలో బస ఏర్పాటు చేశారు. సుస్మిత తల్లి ఇబెంచదేవి, సోదరి సర్బిదేవిలకు 'ఆర్‌సీపీ కోచి కిచెన్'లో ఉపాధి కల్పించారు. ఈ స్టోరీ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయింది.

సార్... దిస్ అబ్బాయి బీట్ మీ... బట్ ఐయామ్ నాట్ తిరిగి బీట్!

అస్సాంలోని పచిమ్ నగామ్ గ్రామంలోని 'న్యూ లైఫ్ హైస్కూల్'లో పిల్లలు ఇంగ్లిష్‌లో మాత్రమే మాట్లాడాలనే నిబంధన ఉంది. ఒక రోజు ఇద్దరు పిల్లలు గొడవ పడ్డారు. క్లాస్ టీచర్ వారిని పిలిపించి 'టెల్ మీ, వాట్ హ్యాపెన్డ్?' అని అడిగారు. 'ఇతడు నా మెడ పట్టుకున్నాడు' అని ఒకరు చెప్పాలనుకున్నారు. 'ఇతడు నా తలపై పంచ్ ఇచ్చాడు' అని మరొకరు చెప్పాలనుకున్నారు. అట్టి విషయాన్ని పూర్తిగా ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో చెప్పలేక సైన్ లాంగ్వేజ్‌ను కూడా అప్పు తెచ్చుకొని కాస్తో కూస్తో ఇంగ్లిష్‌లో ఆ పిల్లలు చెబుతున్న మాటలు నెటిజనులను నవ్వుల్లో ముంచెత్తాయి.



పకోడీలు, బజ్జీలు తెలుసు.
కాని ఉల్లిపాయను తామరపువ్వులా ఒలిచి శనగపిండిలో కలిపి నూనెలో వేయించి ఉల్లి పుష్పంగా తయారు చేసి సర్వ్ చేస్తే 11 లక్షల వ్యూస్ లొట్టలేశాయి.
వదోదర స్ట్రీట్‌ఫుడ్‌లో తాజా హల్‌చల్ ఇది.

వేడి వేడి ఉల్లి పుష్పము



స్ట్రీట్‌ఫుడ్ ఎంత నోరూరించేదిగా ఉన్నా శుభ్రత పాటించరనే కంప్లయింట్‌తో కొందరు తినరు. కాని వడోదరలోని ఈ తాజా చిరుతిండి హల్‌చల్ చేయడమే కాక అందరి మన్ననా పొందింది. 'చేస్తే ఇంత శుభ్రంగా చేయాలి' అనే మెచ్చుకోలు అందుకుంది. వడోదర (గుజరాత్)లోని ఇద్దరు వ్యక్తులు ప్రత్యేకమైన స్టాల్ పెట్టి ఈ 'ఉల్లి పుష్పం' (ఉల్లి బజ్జీ) అమ్ముతున్నారు. ఇందుకు పెద్దసైజు ఉల్లిగడ్డలను వాడుతున్నారు. వాటిని పువ్వులా కట్ చేసే మిషన్‌ను తయారు చేయించుకున్నారు. శుభ్రంగా వొలిచిన ఉల్లిపాయను ఈ మిషన్ కింద పెడితే పువ్వులా రెక్కలు వచ్చేలా కట్ చేస్తుంది. దానిని శనగ పిండిలో ముంచి వేడి వేడి నూనెలో వేయిస్తే ఉల్లిపువ్వు ఆకారంలో బజ్జీలు తయారవుతున్నాయి. ఇవి చూడటానికి ఆకర్షణీయంగా ఉండటంతో జనం ఎగబడుతున్నారు. అంతే కాదు చేస్తున్న పద్ధతి శుభ్రంగా ఉండటంతో సంకోచం లేకుండా తింటున్నారు. ఒక వ్లోగర్ ఈ ఉల్లిపువ్వు బజ్జీ తయారీని వీడియో తీసి ఇన్‌స్టాలో పెడితే క్షణాల్లో 11 లక్షల వ్యూస్ వచ్చాయి. 'కొత్త కొత్త ఆలోచనలే వ్యాపారాన్ని నిలబెడతాయి' అంటున్నారు. అందరి దగ్గరా ఉల్లిపాయలు ఉంటాయి. అందరూ బజ్జీలు వేస్తారు. కాని 'ఉల్లిపువ్వు బజ్జీ' అనే ఐడియా వీరికే వచ్చింది. ఆ 'ఎక్స్' ఫ్యాక్టర్ ఉన్నవాళ్లనే విజయం వరిస్తుంది. కొత్తగా ఆలోచించండి... పెద్ద విజయం సాధించండి... అని ఈ ఉల్లిపువ్వు కరకరలాడుతూ సందేశం ఇస్తోంది. ●

కనబడని చెయ్యేదో ఆడిస్తున్న ఆటబొమ్మలం... తోలుబొమ్మలం

'రంగ రంగ రంగస్థలానా... కనబడని చెయ్యేదో ఆడిస్తున్న ఆటబొమ్మలం అంటా...తోలు బొమ్మలం అంటా' అంటూ 'రంగస్థలం'లో తాత్వికంగా పాడతాడు రామ్‌చరణ్. ఈ పాట సంగతి ఎలా ఉన్నా 'బొమ్మలు మన కుటుంబ సభ్యులు' అంటున్నాడు ఆలిఫ్. కోల్‌కతాకు చెందిన వ్లోగర్ ఆలిఫ్ బొమ్మలు తయారుచేసే కార్మికుల వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.

లిక్విడ్ ప్లాస్టిక్‌ను వివిధ రకాల బొమ్మల మూసలలో పోయడం నుంచి బొమ్మల తలలకు ప్లాస్టిక్ వెంట్రుకలు అతికించడం వరకు రకరకాల దశలు ఈ వీడియోలో కనిపిస్తాయి.



'లైఫ్ ఇన్ ప్లాస్టిక్ నాట్ ఫంటాస్టిక్' అంటూ ఒక యూజర్ స్పందించాడు.

'అందమైన బొమ్మల వెనుక ఇంత కష్టం ఉంటుందా!' అని చెప్పేలా ఉన్న ఈ వీడియో వైరల్ అయింది.

జయహే!



గ్రామీ అవార్డ్ విజేత రికీ కేజ్ లండన్‌లోని ప్రసిద్ధ అబెరోడ్ స్టూడియోస్‌లో మన జాతీయ గీతానికి సంబంధించి 100 మందితో లార్జెస్ట్ ఆర్కెస్ట్రాను నిర్వహించి రికార్డ్ సృష్టించాడు. ఈ వీడియోకు నెటిజనులు ఫిదా అవుతున్నారు. 'చారిత్రాత్మకమైన 100 పీస్ బ్రిటిష్ ఆర్కెస్ట్రాను నిర్వహించినందుకు మ్యూజిక్ కంపోజర్‌గా గర్విస్తున్నాను. స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఈ వీడియోను ఎంతోమందికి షేర్ చేశాను. యూజ్ ఇట్, షేర్ ఇట్, వాచ్ ఇట్... బట్ విత్ రెస్పెక్ట్' అంటూ ట్విట్టర్‌లో రాశాడు రికీ కేజ్. 'వండర్‌ఫుల్' అంటూ ఈ వీడియోను రీషేర్ చేశారు ప్రధాని మోదీ.



75 కాదు 25!

సాధారణంగా 75 సంవత్సరాల వయసులో కొద్దిదూరం నడిచినా ఆయాసపడుతుంటారు. అస్సాంలోని దిబ్రూఘర్‌కు చెందిన 75 సంవత్సరాల హీరా బోరా అలా కాదు. ఆరోగ్యకరమైన జీవనశైలి విషయంలో యువతను చైతన్యవంతం చేయడానికి త్రివర్ణ పతాకం చేతబూని పదికిలోమీటర్లు పాదయాత్ర చేసింది. ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్ అయింది. 'ఆమె వయసు 75 నుంచి 25కు వచ్చింది' అంటూ నెటిజనులు స్పందించారు.

హెల్త్



దేహంలోని రక్తనాళాలు కొన్ని చోట్ల బలహీనంగా ఉండవచ్చు. మెదడులో అలా జరిగినప్పుడు బలహీనమైన చోట రక్తనాళం ఉబ్బి... ఒక్కోసారి ఆ ఉబ్బిన రక్తనాళంలోని లోపలి పొర మీద ఒత్తిడి పెరిగిపోయి, అది మరింత పలచబారి అకస్మాత్తుగా చిట్లిపోవచ్చు. ఈ పరిణామం మెదడులో జరిగితే అక్కడ జరిగే రక్తస్రావంతో మరిన్ని దుష్పరిణామాలు చోటు చేసుకునే ప్రమాదం ఉంది. ఒక్కోసారి ప్రాణాంతకమూ కావచ్చు. ఇలా మెదడులోని రక్తనాళాల్లో బలహీనమైన చోట రక్తం పేరుకుని, అది బుడగలా మారడాన్ని 'అన్యురిజమ్స్' అంటారు. అప్పటివరకూ అంతా బాగున్నట్టే అనిపిస్తూ... అకస్మాత్తుగా ప్రమాదాన్ని తెచ్చిపెట్టే ఈ కండిషన్‌పై అవగాహన కోసం ఈ కథనం.

అన్యురిజమ్స్ నుంచి రక్షణ సాధ్యమే!

మెదడు చుట్టూరా ఆవరించుకుని ఉండే స్థలాన్ని సబర్కనాయిడ్ ప్రాంతంగా చెబుతారు. అన్యురిజమ్ కేసుల్లో దాదాపు 90 శాతం మందిలో ఆ ప్రాంతంలో రక్తస్రావం అవుతుంది కాబట్టి దాన్ని 'సబర్కనాయిడ్ హేమరేజ్' (ఎస్ఏహెచ్) అంటారు. రక్తనాళాలు చిట్లిన ప్రతి ఏడుగురిలోనూ నలుగురిలో ఏదో ఒకరకమైన వైకల్యం చోటు చేసుకునే అవకాశం ఉంది. రక్తస్రావం కాగానే పక్షవాతం (స్ట్రోక్), కోమాలోకి వెళ్లే అవకాశాలెక్కువ.

అన్యురిజమ్స్ ఉన్న చాలామందిలో మెదడులో రక్తనాళాలు బలహీనంగా ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు వారి జీవితకాలంలో అవి చిట్లక పోవచ్చు. కొందరిలో ఉబ్బు చాలా చిన్నగా ఉండవచ్చు. కానీ మరికొందరిలో ఇది ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని 'జెయింట్ అన్యురిజమ్స్' అంటారు. ఇలాంటివి అకస్మాత్తుగా చిట్లే అవకాశాలుంటాయి. దాంతో బాధితుల్లో అకస్మాత్తుగా పక్షవాతం కనిపించవచ్చు. హార్ట్ ఎటాక్స్‌లోలాగే 'సబర్కనాయిడ్ హ్యామరేజ్' అకస్మాత్తుగా సంభవిస్తుంది.

కారణాలు

● పొగాకు వాడకం, అనియంత్రితమైన రక్తపోటు, డయాబెటిస్ వంటివి ● రక్తానికి వచ్చే ఇన్ఫెక్షన్ కారణంగా కలిగే దుష్పరిణామాలు (కాంప్లికేషన్స్) ● చాలావరకు పుట్టుకతో వచ్చే (కంజెనిటల్), అలాగే జన్యుపరమైన కారణాలు. ఫ్యామిలీ హిస్టరీలో ఈ సమస్య ఉన్నప్పుడు ముప్పు ఎక్కువ ● క్రమబద్ధంగా / ఆరోగ్యకరంగా లేని జీవనశైలి ● ఏదైనా ప్రమాదం కారణంగా రక్తనాళాలు గాయపడటం. ● కొన్ని అరుదైన కేసుల్లో... ఫైబ్రో మస్క్యులార్ డిస్‌ప్లేసియా వంటి కండరాల జబ్బు, మూత్రపిండాల్లో నీటితిత్తుల్లా ఉండే పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్... అన్యురిజమ్‌కు దారితీసే అంశాలు.

చిట్లినప్పుడు కనిపించే లక్షణాలు



● జీవితంలో ఎప్పుడూ రానంత అత్యంత బాధతో కూడిన తలనొప్పి
● స్పృహ కోల్పోవడం
● పక్షవాతం / ఫిట్స్ కూడా
● మాట్లాడలేకపోవడం, మూతి వంకరపోవడం

గుండెకు రక్తాన్ని చేరవేసే రక్తనాళాల్లో పూడిక చేరడం వల్ల అడ్డంకులతో గుండెపోటు వస్తే... అప్పటికే అన్యురిజమ్స్‌కు గురైన రక్తనాళాలు చిట్లడం వల్ల సబర్కనాయిడ్ హ్యామరేజ్ వస్తుంది.

చికిత్సా ప్రత్యామ్నాయాలు


● శస్త్రచికిత్స కాకుండా మందులిస్తూ చేసే చికిత్స (నాన్ సర్జికల్ మెడికల్ థెరపీ) ● శస్త్రచికిత్స లేదా క్లిప్పింగ్ ● ఎండోవాస్క్యులార్ థెరపీ లేదా కాయిలింగ్ (అడ్డంకిట్టివ్ డివైస్ లేకుండా చేసే చికిత్స / వీలునుబట్టి డివైస్ వాడటం). వీటి గురించి వివరంగా...

మెడికల్ థెరపీ: రక్తనాళాలు చిట్లకముందు చేసే చికిత్స ఇది. రక్తపోటును అదుపులో ఉంచేందుకు మందులిస్తూ, కొని ఆహారాలు, వ్యాయామాలు సూచిస్తారు. అన్యురిజమ్స్ సైజు తెలుసుకోడానికి నిర్ణీత వ్యవధుల్లో తరచూ ఎమ్మారై / సీటీ స్కాన్/యాంజియోగ్రఫీ) చేయించడం అవసరం.

శస్త్రచికిత్స / క్లిప్పింగ్: పుర్రె తెరవడం ద్వారా చేసే శస్త్రచికిత్స (క్రేనియాటమీ) ద్వారా ఉబ్బిన రక్తనాళాల్ని నేరుగా పరిశీలిస్తూ, పరిస్థితిని అంచనా వేస్తారు. అన్యురిజమ్‌లను గుర్తించి, శస్త్రచికిత్సతో వాటిని జాగ్రత్తగా వేరుచేస్తారు. ఉబ్బిన చోట క్లిప్పింగ్ జరిపాక మళ్లీ మునపటిలా రక్తప్రసరణ జరిగేలా జాగ్రత్త తీసుకుంటారు.

ఎండోవాస్క్యులార్ కాయిలింగ్: తొడ ప్రాంతంలోని రక్తనాళం నుంచి ఒక పైప్ (క్యాథెటర్)ను ప్రవేశపెట్టి... అందులోంచి మరింత చిన్న పైప్‌లతో మెదడులోని అన్యురిజమ్స్‌కు చేరి, అక్కడ రక్తనాళాన్ని చుట్టలుచుట్టలుగా చుట్టుకుపోయేలా చేస్తారు. దాంతో ఉబ్బిన ప్రాంతానికి రక్తసరఫరా ఆగుతుంది. ఫలితంగా చిట్లడం నివారితమవుతుంది. ప్రస్తుతం ఉన్నవాటిల్లో దీన్ని మేలైన చికిత్సగా పరిగణిస్తున్నారు. ఇందులోనే బెలూన్ కాయిలింగ్ అనే ప్రక్రియలో అన్యురిజమ్ ఉన్న ప్రాంతానికి దగ్గర్లో బెలూన్ లాంటి దాన్ని ఉబ్బేలా చేసి, అటు తర్వాత కాయిలింగ్ చేస్తారు. ఇలా పెద్ద రక్తనాళాల దగ్గరున్న ఉబ్బును చిట్లకుండా రక్షిస్తారు. ఇవిగాక... దాదాపు ఏడేళ్ల నుంచి రక్తప్రవాహపు దిశ మళ్లించడానికి 'ఫ్లో డైవర్టర్ స్టెంట్స్' ఉపయోగిస్తున్నారు. వీటితో అన్యురిజమ్‌లోని రక్తపు దిశను మళ్లించి క్రమంగా ఉబ్బు తగ్గిపోయేలా చేస్తారు.

బాధితుల పరిస్థితిని బట్టి చికిత్సా ప్రత్యామ్నాయాలను డాక్టర్లు ఎంచుకుంటారు.



డాక్టర్ పవన్ కుమార్ పెళ్లూరు
కన్సల్టెంట్ న్యూరో సర్జన్

ముందే తెలిస్తే ముప్పు నివారణకు అవకాశం...

అన్యురిజమ్స్ ప్రాణాంతకమే అయినా ముందే తెలిస్తే బాధితుల్ని రక్షించుకునేందుకు అవకాశాలు పెరుగుతాయి. మెదడు సీటీ స్కాన్, మెదడు ఎమ్మారై పరీక్షల ద్వారా తలలోని రక్తనాళాలను పరిశీలించినప్పుడు ఈ సమస్య బయటపడే అవకాశం ఉంది. అందుకే ఫ్యామిలీ హిస్టరీలో ఈ ముప్పు ఉన్నవారు సీటీ, ఎమ్మారై పరీక్షలు చేయించడం ఒకరకంగా నివారణ చర్యలాంటిదే అనుకోవచ్చు. ఈ పరీక్షల్లో సెరిబ్రల్ అన్యురిజమ్స్ ఎక్కువగా ఉన్నట్లు తేలితే... గుండెకు చేసినట్టే మెదడుకూ యాంజియోగ్రామ్ చేస్తారు. 'సెరిబ్రల్ యాంజియో' అనే ఈ పరీక్షతో అన్యురిజమ్స్‌ను ముందుగానే నిర్ధారణ చేయడం ద్వారా ప్రాణాపాయ ప్రమాదాల్ని చాలావరకు నివారించవచ్చు.

మీనియర్స్ డిసీజ్ అంటే..!

మన లోపలి చెవి (ఇన్నర్ ఇయర్) వినికిడి సామర్థ్యానికీ, నిటారుగా ఉండేందుకు దోహదం చేస్తుంది. ఇక్కడ సమస్య వస్తే వినికిడి శక్తి తగ్గడంతో పాటు, నిటారుగా నిలబడి ఉండే సామర్థ్యం కూడా తగ్గిపోయి ఒళ్లంతా గిర్రున తిరుగుతూ, తూలి కిందికి పడిపోతామేమోనన్న ఫీలింగ్ కలుగుతుంది. అంతేకాదు... ఏదో ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర నిలబడినప్పుడు వినిపించే హోరు లాంటిది చెవిలోంచి వినబడుతుంటుంది. ఇలా వినికిడి తగ్గడం, తూలి కిందపడిపోయేలా బ్యాలెన్స్ కోల్పోవడం, చెవిలోంచి హోరు వినిపించడం వంటి లక్షణాలతో వ్యక్తమయ్యే మీనియర్స్ డిసీజ్‌పై అవగాహన కోసం ఈ కథనం.

మీనియర్స్ డిసీజ్‌ను 'ఇడియోపథిక్ ఎండోలింఫాటిక్ హైడ్రాప్స్' అని కూడా అంటారు. అది ప్రాణాంతకం కాదుగానీ... చికిత్స అందకపోతే క్రమంగా వినికిడి శక్తి కోల్పోయే అవకాశమూ ఉంది. గతంలో కాస్త అరుదుగా కనిపించే ఈ సమస్య... ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తుండటం వైద్యవర్గాల్లో ఆందోళనను కలిగిస్తోంది.


● **వర్టిగో లక్షణాలు :** పిల్లలు గిరగిరా తిరిగీ, తిరిగీ అకస్మాత్తుగా ఆగినప్పుడు బ్యాలెన్స్ కోల్పోయి తూలికింద పడిపోతామేమో అనిపించినట్లుగా లేదా రంగుల రాట్నంపై నుంచి విసిరివేసినట్లుగా అనుభూతి చెందుతూ ఆందోళన పడుతుంటారు. వర్టిగోలో కనిపించే ఇదే లక్షణం మీనియర్‌లోనూ కనిపిస్తుంది.

● **టినైటస్ లక్షణాలు :** ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరి గుయ్ అనే శబ్దమే కొందరికి చెవుల్లోంచి వినిపిస్తూ, చికాకు కలిగిస్తుంది. టినైటస్‌లోని ఇదే లక్షణం... మీనియర్స్ డిసీజ్‌లోనూ కనిపిస్తుంది.

● **వినికిడి తగ్గడం :** లక్షణాలను నిర్లక్ష్యం చేయడం, చికిత్స తీసుకోకపోవడం వల్ల శాశ్వతంగా వినికిడి కోల్పోయి... పర్మనెంట్ డెఫ్‌నెస్ వచ్చే అవకాశం ఉంది. వినికిడి లోపం అన్నది ఒక్కోసారి పెరుగుతూ ఒక్కోసారి తగ్గుతూ ఉంటుంది. కొన్నిసార్లు ఒకేరోజులోనే ఈ పెరగడం తగ్గడం జరుగుతూ ఉంటుంది. చెవి నిండిపోయినట్లుగా ఉండే ఫీలింగ్ చికాకు కలిగిస్తూ ఉంటుంది.

లక్షణాలు
మీనియర్స్ డిసీజ్‌లో వర్టిగో, టినైటస్, వినికిడిలోపం (డెఫ్‌నెస్) ఈ మూడు లక్షణాలూ కలగలసి ఉంటాయి.

● **నిర్ధారణ పరీక్షలు:** ● బాధితులు చెప్పే లక్షణాలతో ● ఆడియాలజిస్టుల ఆధ్వర్యంలో వినికిడి సామర్థ్యం పరీక్షలు (ఆడియోమెట్రీ టెస్ట్) , వెస్టిబ్యులార్ టెస్ట్ బ్యాటరీ పరీక్షలతో పాటు డాక్టర్ల ఆధ్వర్యంలో మెదడు ఎమ్మారై, 'ఎలక్ట్రో కాక్లియోగ్రఫీ', 'ఎలక్ట్రో నిస్టాగ్మోగ్రఫీ' వంటి పరీక్షలు మీనియర్స్ డిసీజ్ నిర్ధారణకు తోడ్పడతాయి.



డాక్టర్ ఈ.సీ. వినయ కుమార్
సీనియర్ ఈఎన్‌టి సర్జన్



చికిత్స : ● వికారం, వాంతుల వంటి లక్షణాలను తగ్గించేందుకు యాంటీ–నాసియా (యాంటీ–ఎమిటిక్) మెడిసిన్స్ ఇస్తారు ● చెవిలోని ఒక రకం ద్రవం పెరగడం వల్ల మీనియర్స్ డిసీజ్ వచ్చే అవకాశం ఉన్నందున దేహంలోని ద్రవాలను బయటకు పంపించేందుకు మూత్రం ఎక్కువగా వచ్చే మందులైన 'డై-యూరెటిక్స్' అనే మందుల్ని వాడతారు ● వర్టిగోలో కనిపించే కళ్లు తిరగడం, పడిపోవడం లాంటి లక్షణాలను తగ్గించేందుకు 'వెస్టిబ్యులార్ రీ-హ్యాబిలిటేషన్' అని పిలిచే ఫిజియోథెరపీ లాంటి చికిత్సలను అందిస్తారు. ఇందులో బాధితులతో కొన్ని రకాల వ్యాయామాలు చేయిస్తారు ● వినికిడి సామర్థ్యం కోల్పోయిన వారిలో... వారు ఏ మేరకు కోల్పోయారో దాన్ని బట్టి హియరింగ్ ఎయిడ్ మెషిన్‌నూ అమర్చవచ్చు. ● పై చికిత్సలేవీ పనిచేయనప్పుడు చాలా అరుదుగా కొందరిలో శస్త్రచికిత్స చేయాల్సి రావచ్చు. ఇందులో 'ఎండోలింఫాటిక్ శాక్' అనే ప్రొసీజర్ ద్వారా చెవిలో అత్యధికంగా స్రవించే ద్రవాన్ని డ్రెయిన్ చేస్తారు ● ఈ మధ్య అందుబాటులోకి వచ్చిన 'ఇంట్రాటింపానిక్ స్టెరాయిడ్ ఇంజెక్షన్స్' థెరపీ కూడా ఉపయోగపడుతుంది.

● **ఇతర పరీక్షలు:** మెదడులో గడ్డలు, కొన్ని రకాల మెదడు సమస్యలు ఉన్నప్పుడూ ఈ లక్షణాలే కనిపిస్తాయి కాబట్టి... 'మీనియర్స్ ప్రోటోకాల్' కూడా చేసి... సమస్య మెదడుకు సంబంధించింది కాదని రూల్ అవుట్ చేసుకుంటారు.

● **నివారణ / వ్యాధి ఉన్నవారికి చెప్పే జాగ్రత్తలు :** ● మీనియర్స్ డిసీజ్ ఉన్నవారిలో కొన్ని రకాల ఆహార నియంత్రణలను సూచిస్తారు. ఇవి కొంతమేరకు నివారణకూ తోడ్పడతాయి ● ఆహారంలో ఉప్పు తగ్గించడం ● చాక్లెట్లు, కెఫీన్ ఎక్కువగా ఉండే కాఫీ, కోలాడ్రింక్స్ వంటి పానీయాలను పరిమితంగా తీసుకోవడం ● ఆల్కహాల్, పొగ అలవాట్లకు దూరంగా ఉండటం ● చైనా సాల్ట్‌కు దూరంగా ఉండటం.

మెడిటిప్

పెద్దపేగు క్యాన్సర్ నివారణకు...

మారిన ఆహారపు అలవాట్లతో గతంలో పాశ్చాత్య దేశాల్లోనే కనిపించిన పెద్దపేగు క్యాన్సర్ ఇప్పుడు మన దేశంలోనూ ఎక్కువగా కనిపిస్తోంది. చిన్న చిన్న జాగ్రత్తలతోనే దీన్ని నివారించవచ్చు. అవి... ● కొవ్వులు తక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటూ... తాజా ఆకుకూరలను, పండ్లను అందులో భాగం చేయాలి ● మాంసాహారాన్ని పరిమితంగా తీసుకోవడంతో పాటు అందులో కొవ్వు మోతాదులు తక్కువగా ఉండే చికెన్, చేపల వంటి వైట్ మీట్‌ను మాత్రమే తీసుకోవాలి. వేటమాంసం, రెడ్‌మీట్ నుంచి దూరంగా ఉండాలి ● తేలిగ్గా విరేచనమయ్యేందుకు ఆహారంలో పీచు ఎక్కువగా ఉండే చిరుధాన్యాలూ, కాయధాన్యాలకు ప్రాధాన్యమివ్వాలి ● మంచి ఆరోగ్యకరమైన విసర్జక అలవాట్లు కలిగి ఉండాలి. అంటే రోజూ ఒకేవేళకు మల విసర్జనకు వెళ్లడం, అజీర్తి, గ్యాస్ ట్రబుల్ లేకుండా చూసుకోవడం లాంటివి. మలవిసర్జన సాఫీగా జరగాలంటే దేహానికి మంచి కదలికలూ, తగినంత వ్యాయామం ఉండాలి ● పొగ, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. ఈ సూచనలు కేవలం పెద్దపేగు (కోలన్) క్యాన్సర్‌ను మాత్రమేగాక అనేక ఇతర క్యాన్సర్లలతోపాటు మరెన్నో జబ్బులనూ నివారిస్తాయి.